చంద్రబాబుకు ఎమ్మెల్యే ముప్పిడి స్వాగతం

విశాలాంధ్ర - కొవ్వూరు : పోలవరం ప్రాజెక్టు సందర్శనకు వచ్చిన ముఖ్యమంత్రి నారా కొవ్వూరు ఎమ్మెల్యే వెంకటేశ్వర రావు స్వాగతం పలికారు. అధికారం చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారిగా పోలవరం ప్రాజెక్టు ప్రాంతాన్ని సోమవారం చంద్రబాబు నాయుడు సందర్శించారు. జిల్లాకు వచ్చిన చంద్రబాబునాయుడుకు పుష్పగుచ్ఛంతో ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు స్వాగతం పలికారు. జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, టిడిపి జనసేన ఎమ్మెల్యేలు నాయకులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

కాపులకు 5శాతం రిజర్వేషన్ వర్తింపజేయాలి

విశాలాంధ్ర - అమలాపురం : టీడీపీ ప్రభుత్వం గతంలో కాపులకు 5 శాతం రిజర్వేషన్ కేటాయించింది. త్వరలో నిర్వహించబోయే డీఎస్సీ ఎంపికలో ఈ రిజర్వేషన్‌ను కాపులకు అమలు చేయాలని రాష్ట్ర కాపు రిజర్వేషన్ ఉద్యమ నాయకులు త్సవటపల్లి నాగభూషణం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ఈ రిజర్వేషన్ విధానాన్ని తుంగలో తొక్కిందని ఆరోపించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కూటమి కలిసి ముందుకు వెళుతున్న సందర్భంలో కాపులకు కేటాయించిన రిజర్వేషన్లు ప్రకారం కేటాయింపు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఈ విషయమై త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లను కలిసి వివరించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ విషయంలో నియోజకవర్గస్థాయి ప్రజా ప్రతినిధులందరూ సహకరించాలని నాగభూషణం కోరారు.

అభివృద్ధిని పరుగులు పెట్టిస్తా : అనందరావు

విశాలాంధ్ర - అమలాపురం : ఆనందరావు అంటే అభివృద్ధి గుర్తుకు వచ్చే విధంగా అమలాపురాన్ని తయారు చేస్తానని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనంద రావు అన్నారు. స్థానిక హౌసింగ్ బోర్డులోని పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ అమలాపురం పట్టణం. మండలంలోని గ్రామాల్లో మౌలిక వసతుల ఇప్పుడు ఏవిధంగా ఉన్నాయో ప్రజలందరికి తెలుసని, అతి త్వరలో పట్టణ రూపురేఖలు మారుస్తామన్నారు. అభివృద్దే తన ధ్యేయంగా పనిచేస్తానన్నారు. తనను రెండో సారీ ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గంలోని ప్రజలందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

అమలాపురం టౌన్ బ్యాంక్ వ్యాపారం రూ.90 కోట్లు

- లాభం రూ.1.10 కోట్లు
- చైర్మన్ మెట్ల వెంకట సూర్యనారాయణ

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం కో ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ ఈ సంవత్సరం మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో 90 కోట్ల రూపాయలు వ్యాపారం నిర్వహించి, ఒక కోటి 18 లక్షల రూపాయలు లాభం ఆర్జించినట్లు బ్యాంకు చైర్మన్ డా మెట్ల వెంకట సూర్యనారాయణ తెలిపారు. టౌన్ బ్యాంకు 26వ వార్షిక మహాజన సభ ఆదివారం స్థానిక డా మెట్ల సత్యనారాయణ రావు కాపు కళ్యాణ మండపంలో జరిగింది. ఈ మహాజన సభకు అధ్యక్షత వహించిన చైర్మన్ డా మెట్ల వెంకట సూర్యనారాయణ మాట్లాడుతూ బ్యాంకులో 50 కోట్ల రూపాయల డిపాజిట్లు ఉన్నాయని, వివిధ రంగాలకు 39 కోట్ల రూపాయలు రుణాలుగా అందజేశా మన్నారు. ఖాతాదారుల సహకారంతో టౌన్ బ్యాంకు ప్రగతి పథంలో నడుస్తోందని, ఈ సంవత్సరం సభ్యులకు 13 శాతం డివిడెండ్‌ను ప్రకటిస్తున్నట్లు చైర్మన్ తెలిపారు. ఈ సమావేశంలో 2023-24 ఆడిట్ రిపోర్ట్ ను, 2024-25, 2025-26 అంచనా బడ్జెట్లను బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ శిరగం వేణుగోపాలరావు ప్రవేశపెట్టగా మహా జనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. అలాగే ఈ సంవత్సరం 10వ తరగతిలో అమలాపురం రెవిన్యూ డివిజన్ స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన తొమ్మిది మంది విద్యార్థులకు నగదు బహుమతిని, ప్రశంసా పత్రాలను బ్యాంకు చైర్మన్, డైరెక్టర్లు బహూకరించారు. ఈ మహాజన సభలో వైస్ చైర్మన్ ఎండి అమీర్, డైరెక్టర్లు ఎంకె నాయుడు, డా గోదశి గంగరాజు, డా ఆకెళ్ళ వెంకటావు, డా గొలకోటి రంగారావు, అల్లాడ శ్రీనివాసు, చింతా శంకరమూర్తి, పి జాన్ పాల్, నూలు సురేష్, బ్యాంకు ఎండి శిరగం వేణుగోపాల రావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీని కలసిన భట్రాజుల సంఘం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : తూర్పుగోదావరి జిల్లా భట్రాజుల సంఘ అభివృద్ధికి సంపూర్ణ సహకార అందించాలని జిల్లా భట్రాజుల సంఘం అధ్యక్షుడు లోలభట్టు శ్రీనివాసరాజు రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి దగ్గుపాటి పురందేశ్వరి ని కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో సంఘ సభ్యులు ఎంతమంది ఉన్నది, ఏయే సేవా కార్యక్రమాలు చేస్తున్నదీ, కరోనా వంటి సమయంలో సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంపీ శ్రీమతి పురందేశ్వరి కి అధ్యక్షుడు శ్రీనివాసరాజు వివరించారు. సమాజ సేవలో సంఘ సభ్యులు చేస్తున్న కృషిని ఎంపీ పురందేశ్వరి అభినందించారు. ఈ సందర్భంగా పురందేశ్వరి ని జైశ్రీరామ కండువా కప్పి పుష్పగుచ్ఛమిచ్చి, భారత దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరములు నిండిన సందర్భంలో కేంద్ర ప్రభుత్వం వారు తలపెట్టిన" అజాది కా అమృత్ " మహోత్సవంలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా భట్రాజుల సంఘం వారు ముద్రించిన అమృత భారతి పుస్తకాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి వెంకటరామరాజు, రాజమండ్రి పట్టణ సంఘ అధ్యక్షుడు చిట్టమని వెంకటరాజు, సంయుక్త కార్యదర్శి కార్యభట్టు రవీంద్రరాజు, గౌరవ సలహాదారు పరమహంసరాజు, తదితర సభ్యులు ఎంపీ పురందేశ్వరికి శుభాకాంక్షలు తెలిపారు.

నాయకుల సహాయంతో అన్న క్యాంటీన్

విశాలాంధ్ర - జగ్గంపేట : ప్రభుత్వం ఏర్పాటు చేసేవరకు టిడిపి నాయకుల సహాయంతో అన్న క్యాంటీన్‌ను నిర్వహించనున్నట్లు టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. స్థానిక కాకినాడ రోడ్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ప్రతి సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ నిర్వహించేవారు. ఐతే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత అన్నా క్యాంటీన్ నిలుపుదల చేశారు. కోడ్ ముగియడంతో మళ్లీ సోమవారం అన్నా క్యాంటీన్ ప్రారంభించారు. రుచి హోటల్స్ అధినేత నాగేంద్ర చౌదరి సహాయంతో ఏర్పాటైన అన్న క్యాంటీన్‌ను టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న నందమూరి తారక రామారావు స్ఫూర్తితో ఈ అన్నా క్యాంటీన్ గత టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు ఏర్పాటు చేశామని, కానీ గత వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. మళ్లీ ఇప్పుడు చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక మొన్న పెట్టిన ఐదు సంతకాల్లో ఒక సంతకం చేసి అన్నా క్యాంటీన్ పునరుద్ధరణ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీను మణిబాబు, సత్తి సదాశివరెడ్డి, జాస్తి వసంత్, భూపాలపట్నం ప్రసాద్, ధాపర్తి సీతారామయ్య, వేములకొండ జోగారావు, బద్ది సురేష్, యల్లమిల్లి సీఎం, కింగం రమణ, నేదురి గణేష్, తోలుగంటి ప్రవీణ్ రెడ్డి, రాయి సాయి, అరటా పోలీస్, కురుమళ్ళ నాగేశ్వరరావు, కుంచె రామకృష్ణ, దేగల సత్తిబాబు, కొంద్రోతు శ్రీను, ఎండి కాజా, మానేపల్లి సాయి, చేలికాని హరిగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పూర్తిగా అందని పాఠ్య పుస్తకాలు

విశాలాంధ్ర - సీతానగరం: విద్యార్థులకు పూర్తిగా అందని పాఠ్యపుస్తకాలు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ విద్యా సవంత్సర ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు పంపిణీ అందరికి తెలిసిందే అయితే మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన పుస్తకాలు 37 వేలు కాగా నేటికీ 27 వేల పుస్తకాలు మాత్రమే మండలానికి చేరుకున్నాయి. అలాగే దానితో పాటు బెల్టు రాగ ఇంకా ఏక రూప దుస్తులు, బూట్లు, బెగ్లు రావాల్సి ఉంది. దీనిపై అధికారులు స్పందించి సత్వరమే విద్యార్థులకు రావాల్సిన పాఠ్యపుస్తకాలను అందించే విధంగా చర్యలు చేపట్టి విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రమాద భరితంగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలు

- నిలుపుదల చేయాలని
టీడీపీ శ్రేణులు రోడ్డుపై బైఠాయింపు

విశాలాంధ్ర - ఏలేశ్వరం : మండలంలోని లింగంపర్తి పంచాయతీ పరిధిలో ఎర్రవరం రోడ్డులో ప్రమాదభరితంగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలు నిలుపుదలజేయాలని కోరుతూ టీడీపీ శ్రేణులు సోమవారం రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, కౌన్సిలర్ బొద్దిరెడ్డి గోపి మాట్లాడుతూ 500 కెవి హైపర్ టెన్షన్ విద్యుత్ వైర్ల కింద ఓ రాజకీయ పార్టీ నాయకుడు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలు చేపడుతున్నారని అన్నారు. దీనిపై సంభవించే ప్రమాదాలను ముందస్తుగా దృష్టిలో ఉంచుకొని గ్రామస్తులు గతంలోనే పవర్ గ్రిడ్ అధికారులకు ఫిర్యాదు చేశారన్నారు. అధికారులు వెంటనే నిర్మాణాలు నిలుపుదల చేయాలని మే నెలలోనే మండల పరిషత్ అధికారికి ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ విషయమై స్వయంగా టిడిపి నాయకులు ఏలేశ్వరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఫలితం లేదన్నారు. నిర్మాణాలు చేసే స్థలం లింగంపర్తి పంచాయతీ పరిధిలో ఉన్నందున పంచాయతీ అధికారులు నిర్మాణాలకు ఎలా అనుమతులు మంజూరు చేశారని ఆయన ప్రశ్నించారు. దీంతో ఆందోళనకారులు నిర్మాణాలను ఆపే ప్రయత్నం చేయ గా అక్కడ పరిస్థితి ఉద్రిక్త మవడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. ఏది ఏమైనా సరే నిర్మాణాలను ఆపకపోతే ధర్నాలు చేపడతామని రోడ్డుపై బైఠాయించారు. దీంతో ఆ ప్రదేశంలో చేపడుతున్న నిర్మాణా లను అధికారులు పరిశీలించి తాత్కాలికంగా నిర్మాణాలు ఆపివేస్తున్నట్లు ప్రకటించారు. సంఘటనా స్థలానికి ఎంపీడీవో అరుణకుమారి, పెద్దా పురం డిఎస్‌పి లలిత కుమారి తమ సిబ్బందితో చేరుకుని విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేయడంతో తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు నిర్మా ణాలను నిలుపుదల చేయాలని జిల్లా అధికారులు ఆదేశాల జారీ చేశారు. దీంతో ఆందోళన తాత్కాలికంగా విరమించారు.

బీసీలకు పెద్దపీఠం వేసిన ఘనత చంద్రబాబుదే

- మంత్రుల కొలువులో 8 మంది బీసీలకు స్థానం శుభపరిణామం
-జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల

విశాలాంధ్ర - రాజానగరం : విజయనగర మహారాజైన శ్రీకృష్ణ దేవరాయులు ఆస్థానంలో నాడు ఎనిమిది మంది కవులతో రాజ్యం ఏవిధంగా కళకళలాడిందో, అదే విధంగా నేడు చంద్రన్న క్యాబినెట్లో అష్టదిగ్గజములుగా 8 మంది బీసీలకు స్థానం కల్పించడం శుభపరిణామ మనీ జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని దివాన్ చెరువు గ్రామానికి చెందిన బత్తుల నాగేశ్వరరావు(నాగు)విశాలాంధ్రతో సోమవారం చరవాణిలో మాట్లాడుతూ తెలుగుదేశం అంటే బిసి అని బీసీలు అంటే తెలుగుదేశం అనే నానుడి మరోసారి రుజువైందన్నారు.బీసీలకు పెద్దపీఠం వేసిన ఘనత ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని చెప్పారు. బీసీ వర్గానికి చెందిన ఎనిమిది మందికి మంత్రి పదవులు కట్టబెట్టడంతో పాటు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు యాదవ్ కి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా పట్టం కట్టడంతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకి కృతజ్ఞతలు చెప్పారు. అలాగే నూతనంగా బాధ్యతలు చేపట్టిన మంత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో తిరోగమనం పొందిన రాష్ట్రాన్ని, ఏపీ సిఎం చంద్రబాబు సారథ్యంలో తిరిగి అభివృద్ధిపదంలో నడిపిస్తారనే విశ్వాసం ప్రజల్లో ఉందని అభిప్రాయాన్ని తెలిపారు.

ఎమ్మెల్యే సూచనతో తూటికాడ తొలగింపు

విశాలాంధ్ర - పెదపూడి : పందల పాక-కొంకుదురు గ్రామ పరిధిలో కాకినాడ కెనాల్ (పంట కాలువ)లో పేరుకు పోయిన తూటికాడను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు తొలిగించే చర్యలు ఇరిగేషన్ అధికారులు చేపట్టారు. సోమవారం సుమారు 1500 మంది ఎన్‌ఆర్‌జిఎస్ ఉపాధి హామీ కూలీలు తూటికాడ తొలగించే విధంగా అధి కారులు చర్యలు చేపట్టగా ఆ ప్రాంతాన్ని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పరిశీలించారు.

కొడవలిలో ఇల్లు దగ్ధం

మాజీ ఎమ్మెల్యే వర్మ ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర - గొల్లప్రోలు : గొల్లప్రోలు మండలం కొడవలి గ్రామంలో దగ్ధం అయిన ఇళ్లను మాజీ ఎమ్మెల్యే వర్మ సందర్శించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ కొడవలి గ్రామంలో పోలవరపు చంద్రరావు ఇల్లు కాలిపోయింది. అదేవిధంగా పక్కన ఒక ఇల్లు కూడా డామేజ్ అయ్యింది. ఇంటిలో చీటీ పాడిన డబ్బులు లక్ష రూపా యలు, బంగారం కూడా కాలిపోయాయని తెలియజేశారు. దీనికి కారణం గ్యాస్ సిలిండర్ లీకేజీ అవ్వడం వల్ల కాలిపోయిందని, అదృష్టవశాత్తు ఎవరికి కూడా ప్రాణ నష్టం జరగలేదని తెలియజేసారు. వీరికి తెలుగుదేశం పార్టీ తరఫున రూ.10,000 ఒక ఇంటికి, రూ.5000 మరొక ఇంటికి సహాయం చేసి, బట్టలు దుప్పట్లు అందజేశారు. డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్‌తో మాట్లాడి వీరికి ప్రభుత్వం నుంచి ఇళ్ల స్థలం, ఇంటికి కట్టుకోవటానికి అయ్యే ఖర్చు అందేలా చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ ఉలవకాయల దేవేం ద్రుడు, మాజీ జడ్పీటీసీ ప్రసాద్, కుక్క మురళి, గింజాల నాగేశ్వరరావు, బుల్లబ్బాయి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

సీఎంతో ఎమ్మెల్యే పోలవరం ప్రాజెక్టు పరిశీలన

విశాలాంధ్ర - సీతానగరం/ రాజానగరం: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రనికి తలమానికమైన పోలవరం ప్రాజెక్టును సోమవారం సీఎం నారా చంద్రబాబు నాయుడు పరిశీలించారు. దీనిలో రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ పాల్గొని సిఎంకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు ప్రస్తుతం ఏ స్థితిలో ఉంది? నిర్మాణం పనులు తదితర విషయాలను పోలవరం ప్రాజెక్టు అధికారులతో పాటు ఇరిగేషన్ అధికారులు సీఎం చంద్రబాబు అడిగి తెలుసుకొని వారితో తీసుకోవాల్సిన చర్యల పై చర్చించారు. అలాగే పోలవరం ఎడమ కాలువ సీతానగరం మండలంలో విస్తరించి ఉంది.

తాళ్లూరు లిఫ్టుకు నిధులు కేటాయించాలి

చంద్రబాబుకు ఎమ్మెల్యే నెహ్రు వినతి

విశాలాంధ్ర - జగ్గంపేట : గండేపల్లి మండలం తాళ్ళురులో ఉన్న పుష్కర ఎత్తిపోతల పథకం లిఫ్ట రిపేరుకు నిధులు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబును జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రు కోరారు. పోలవరం ప్రాజెక్టను సందర్శకు వచ్చిన చంద్రబాబును సోమవారం నెహ్రు కలిశారు. ఈసందర్భంగా నెహ్రు చంద్రబాబుకి వినతిపత్రాన్ని అందజేశారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పుష్కర తాళ్లూరు లిఫ్ట రిపేరు చేయిస్తామని గతంలో రైతులకు హామీ ఇచ్చారని, నిధులు కేటాయించాలని ఆయనను కోరారు. ఆయన వెంట పార్టీ నేత ఎస్వీఎస్ అప్పలరాజు ఉన్నారు.

పిల్లి కుమారునిపై టీడీపీకి ఫిర్యాదు

విశాలాంధ్ర - కాకినాడ : మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి ఆమె భర్త పిల్లి సత్తిబాబు చెప్పినా వినకుండా కూటమి అభ్యర్థి ని ఓడించాలని ప్రయత్నించిన వారి కుమారుడు పిల్లి కళ్యాణ్ కృష్ణ అని మంత్రితో ఒక ఫోటో తీసుకుని ఇక్కడ పార్టీల కేడర్ను తప్పుదోవ పట్టిస్తు న్నారని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు. సోమవారం గొడారిగుంటలో నివాసం వద్ద రూరల్ టీడీపీ శ్రేణులతో కలిసి మీడియా తో మాట్లాడారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ ప్రధానంగా తన గెలుపునకు టిడిపి మాజీ ఎమ్మెల్యే పిల్లి దంపతులు, కో ఆర్డినేటర్ కట కంశెట్టి బాబి, టీడీపీ నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, నులుకుర్తి వెంక టేశ్వరరావు, పెంకే శ్రీనివాస్ బాబా, చప్పిడి వెంకటేశ్వరరావులు వంటి నాయకులు శక్తి వంచన లేకుండా తిరుగుతూ విజయానికి కృషి చేశార న్నారు. కానీ పిల్లి కళ్యాణ్ కృష్ణ అనే వ్యక్తి వైసీపీతో చేతులు కలిపి పిల్లి దంపతులకు తనకు చాలా బాధ కలిగించే విధంగా వ్యవహరించా డన్నారు. వైసీపీతో తిరుగుతూ కాకినాడ రూరల్లో తనను ఓడిస్తానంటూ ఛాలెంజ్ కూడా ప్రకటించారన్నారు. వైసీపీ వారితో కలిసి పోలింగ్ కేంద్రాల వద్ద నగదును పంచి ఇప్పుడు మంత్రి సుభాష్తో ఒక ఫోటో దిగి కాకినాడ రూరల్లో పలు చోట్ల ఫ్లెక్సీలతో జోరుగా ప్రచారం చేసుకుంటున్నా రన్నారు. కళ్యాణ్ కృష్ణ తీరుపై టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు బాధ కలిగిస్తుందని, అందువల్ల టీడీపీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే నానాజీ పేర్కొన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల సమ యంలో పిల్లి కళ్యాణ్ కృష్ణ కూటమి నియమాలకు విరుద్ధంగా, వ్యతిరేకంగా వ్యవహరిం చిన తీరుపై వారు మండి పడ్డారు.

ఆక్వా రైతుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - కాట్రేనికోన : ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజును కాపు రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు త్సవటపల్లి నాగభూషణం సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యేకు వివరించారు. టర్న్‌కి మార్చాలని, సుమారు పదివేల కలెక్షన్లు పెండింగ్లో ఉన్నాయని వాటిని పునరుద్ధరించాలని, ఆక్వా విద్యుత్తు సంబంధించి యూనిట్ రూ.1.50లక్ష అమలు చేయాలని కోరారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో ఆక్వా రైతులు అన్ని విధాల నష్టపోయారని ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో దూడల స్వామి నాయుడు, పీవీబీఎస్ స్వామి, రాయపరెడ్డి చిట్టిబాబు, నంద్యాల సురేంద్ర, మణి కుమార్ తదితరులు భూషణం వెంట ఉన్నారు.

పోలవరానికి రూ1.20లక్షల కేటాయించాలి

-ఆదివాసీ మహాసభ న్యాయ సలహాదారు సూర్యనారాయణ డిమాండు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : కొత్త భూసేకరణ చట్టం ప్రకారం లక్షా 70 వేల ఎకరాలకు 36 లక్షల చొప్పున నష్టపరిహారంగా 61 వేల కోట్లు కేటాయించాలని ఆదివాసీ మహాసభ న్యాయసలహాదారు అయినాపురపు సూర్యనారాయణ డిమాండ్ చేశారు. ఇంకా 93 వేల కుటుంబాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాల్సి ఉందని, సవరించిన అంచనాల ప్రకారం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేయాలని కోరారు. ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం వేసిన లెక్కల ప్రకారం రెండు జిల్లాలలోను 1,05,601 కుటుంబాలు నిర్వాసితులవుతున్నారని, వీరిలో 56 వేల 504 మంది ఎస్టీ కుటుంబాలు ఉంటే అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన వారు 43,689, ఏలూరు జిల్లాకు చెందిన 12,815 కుటుంబాలు ఉన్నాయన్నారు. ఇప్పటివరకు కేవలం 13 వేల కుటుంబాలకు మాత్రం అర్ అండ్ కల్పించారని, ఇంకా 92 వేల కుటుంబాలకు పునరావాసం కల్పించి నష్టపరిహారం చెల్లించాల్సి ఉందని దీనికి 96 వేల కోట్ల రూపాయలు అవసరమవుతాయన్నారు. హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన ఆదేశాల మేరకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పూర్తిచేసిన తరువాత మాత్రమే పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరారు. దీనితో పాటు ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యం అయినందున అంచనా వ్యయం కూడా బాగా పెరిగిపోయిందని, కేంద్ర ప్రభుత్వం లక్షా 20 వేల కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేసారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని 2024-25 నాటి బడ్జెట్ కేంద్రానికి సమర్పించాలని ఇప్పటికే నూతనంగా బాధ్యతలు చేపట్టిన ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, మంత్రులకు ఈ మెయిల్ ద్వారా లేఖలు పంపినట్టు వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఆమోదించకపోతే ఈ జాతీయ ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతలు కేంద్రానికి అప్పగించాలని ఆదివాసీ మహాసభ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. పోలవరం నుంచి జనసేన, రంపచోడవరం నుంచి టీడీపీకి చెందిన ఎమ్మెల్యేలు ఎన్నికైనందున వారిపై మరింత బాధ్యత ఉందన్నారు. గతంలో 10 లక్షలు నష్ట పరిహారం ఇస్తామని జగన్మోహన్ రెడ్డి జీవో ఇచ్చారని దాని అమలుపై ఒక్క అడుగు కూడా పడలేదని ఆరోపించారు. ఇటువంటి అమలు వీలుకాని జీఓలు ఇచ్చి నిర్వా సితులకు నష్టం చేకూర్చేలా భూసేకరణ చట్టం, పీసా చట్టం,ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ఉల్లం ఘించ వద్దని కోరారు. ఎస్టీలే అధికంగా భూము లు కోల్పోయే జాబితాలో ఉన్నారని వారికి నష్ట పరిహారం చెల్లించకపోవడం, పునరావాసం కల్పించకపోవడం కూడా చట్ట ఉల్లంఘన కిందకే వస్తుందని పేర్కొన్నారు. ప్రధాని మోదీ రెండేళ్లలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారని అది కార్య రూపం దాల్చేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పం దించాలని కోరారు. సమావేశంలో ఆదివాసీ మహాసభ అల్లూరి సీతారామరాజు జిల్లా నాయ కులు అరగంటి వీరభద్రారెడ్డి, కెచ్చెల అబ్బాయి రెడ్డి, మడకం ప్రమీల రాణి, గిడుతూరి చిన్నా రావు, ఏలూరు జిల్లా నాయకులు మిడియం వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

బాలల ప్రపంచ నర్సరీ పాఠశాలలు

విశాలాంధ్ర - కాకినాడ : బాలల ప్రపంచం నర్సరీ పాఠశాలలు నర్సరీ పాఠశాలలో పిల్లలు స్వేచ్ఛగా తన చుట్టూ ఉన్న ప్రపంచంలోని ప్రతి వ్యవహారాల్లో పాల్గొనడం ద్వారా జ్ఞాన సంపదను పొందుతారని బోటు క్లబ్ వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక కృషి భవన్ వీధిలో మమస్పర్శ అంతర్జాతీయ నర్సరీ పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అడబాల మాట్లాడుతూ నర్సరీ పాఠశాలలో పిల్లల కోసం కొత్త కొత్త బోధన సామాగ్రితో శిక్షణలు ఉంటాయని అన్నారు. పాఠశాల నిర్వాహకురాలు డాక్టర్ కే లావణ్య మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ నర్సరీ పాఠశాలను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి చిన్నారికి పౌష్టికాహారం అందించడంతోపాటు ఆటపాటలతో ప్రాథమిక విద్యను అందించనున్నట్లు తెలిపారు. మూడు నెలలకు ఒకసారి పిల్లలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించనున్నామన్నారు. వైద్యులు విజయకుమార్, కే రాజా, కే విజయ్, నాగలక్ష్మి, వాకర్స సంఘ కార్యదర్శి దాసరి శ్రీధర్, రేలంగి బాపిరాజు, ప్రముఖ సాహిత్య వేత్త శిరీష, రవిశంకర్ పట్నాయక్ ప్రభృతులు లావణ్యను అభినందించారు.

నేడు రాష్ట్రస్థాయి నాయి బ్రాహ్మణ క్రికెట్ పోటీలు

విశాలాంధ్ర - అన్నవరం : కాకినాడ జిల్లా పత్తిపాడు నియోజవర్గం శంకవరం మండలం అన్నవరం జూనియర్ కాలేజీ క్రీడా మైదానంలో జూన్ 18 మంగళవారం నుంచి నిర్వహించనున్నట్లు హరిహర నాయి బ్రాహ్మణ సంఘం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఎంట్రీ ఫీజు రూ.3వేలుగా నిర్ణయించినట్లు అలాగే ప్రథమ బహుమతి రూ.50వేలు, ద్వితీయ బహుమతి రూ.20 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి టీం డ్రెస్ కోడ్‌తో 15 మంది మెంబర్లు ఉండాలని, టీమ్ మెంబర్లు అందరూ ఆధార్ కార్డు, కుల సర్టిఫికెట్ కలిగి ఉండాలన్నారు. యూనియన్ లెటర్ ప్యాడ్ మీద 15 మంది మెంబర్ల పేర్లు సెల్ నెంబర్లతో పాటు ప్రెసిడెంట్ సంతకం విధిగా ఉంటేనే క్రికెట్ పోటీలలో అనుమతి ఇస్తామన్నారు, రుజువులు లేకపోతే ఆడడానికి నిరాకరిస్తామన్నారు. ప్రతి మ్యాచ్‌కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుతో పాటు టోర్నమెంట్ బెస్ట్ ప్లేయర్, మ్యాన్ ది సిరీస్ అవార్డు ఇస్తామని తెలిపారు.

వెలుగు టీచర్స్ ఉద్యోగాలను రెగ్యులర్ చేయండి

విశాలాంధ్ర - గొల్లప్రోలు : పిఠాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ వెలుగు టీచర్స్ ఫెడరేషన్ సభ్యులు సోమవారం పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మను కలిసి వినతి పత్రాన్ని అందచేశారు. 2018లో డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకారం సెలెక్ట్ అయిన అభ్యర్థులని రెగ్యులర్ చేయలేదని, ఈ విషయాన్ని గతంలో చంద్రబాబుకి, యువగళం పాదయాత్రలో లోకేష్‌కు, వారహి యాత్రలో జనసేన అధినేత పవన్ కళ్యా ణ్‌కి తెలిపామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక వారి సమస్యలు పరి ష్కరిస్తామన్న హామీని నెరవేర్చే విధంగా మరోసారి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్ళాలని వర్మకి విజ్ఞప్తి చేసారు. గత ప్రభుత్వం మినిమం టైమ్స్ ఉద్యోగాలు ఇచ్చి రెగ్యు లర్ ఇచ్చా మని చెప్పుకొచ్చారని, వైకాపా ప్రభుత్వం తమని మోసం చేసిందని, ఇప్పటికైనా వారికి రెగ్యులర్ ఉద్యోగాలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగు టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పిల్ల వెలుగు జ్యోతి, మాజీ జడ్పిటిసి మడికి ప్రసాద్, అప్ప రాష్ట్ర అధ్యక్షులు పిల్లా చంద్రం, నాని,శ్రీను, వెంకటేష్ పాల్గొన్నారు.

క్రీడారంగ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - ముమ్మిడివరం : నగర పంచాయతీ పరిదిలోని 4వ వార్డు ఇన్‌చార్జ్ కాకి మాణిక్యం ఆధ్వర్యంలో బేడ బుడగ జంగాల యువతకి ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు, పార్టీ యువ నాయకుడు దాట్ల పృథ్వీరాజ్, నగర పంచాయతీ టిడిపి అధ్యక్షులు దొమ్మేటి రమణకుమార్ క్రీడారంగ కిట్స్ అందజేశారు. ఇటీవల ఎన్నికల్లో కష్టపడి పనిచేసి వార్డులో తెలుగుదేశం పార్టీకి మెజార్టీ తీసుకొచ్చినందుకు యూత్ వారందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాకి మాణిక్యం, ఉప్పు సుబ్బారావు, మావుళ్ళ కళ్యాణి, కళ్యాణి విజయ్, చెన్నూరి మరిడియా, కళ్యాణి రామారావు, ముగ్గు సుబ్బారావు, ముగ్గు నూకాలు, ముగ్గు కాసులు, కళ్యాణి దుర్గారావు, కళ్యాణి దండు, కళ్యాణి సాయికుమార్, కళ్యాణి వెంకన్న, కళ్యాణి సత్యం, ఏడుకొండలు, నేర్లగంటి సాయి బేడ బుడగ జంగాల యువత పాల్గొన్నారు.

గుర్రంపాలెం సాగుదారులకు పట్టాలు మంజూరు చేయాలి

(కెకెడి 17 -6- 2024, కెకెడి పిహెచ్ 21 :

విశాలాంధ్ర - జగ్గంపేట : మండలంలోని గుర్రప్పాలెంలో గత 20 సంవత్సరాలుగా సీలింగ్ భూమిని సాగు చేసుకుంటున్న నిరుపేదలకు త్వరితగతిన పట్టాలు మంజూరు చేయాలని సోమవారం గుర్రప్పాలెంలో రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీరైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ అనేక సార్లు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సీలింగ్ భూమి కోసం ఆందోళన కార్యక్రమాలు చేపట్టామని ఈ ఆందోళనకి కలెక్టర్ స్పందించి సమస్యను పరిష్కరించాలని ఆర్డీఓను పంపారని, ఆయన 16 రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని చెప్పి 7 నెలలు గడుస్తున్నా సమస్య పరిష్కారం అవ్వలేదన్నారు. గత నాలుగు రోజుల క్రితం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించగా సాగుదారుల ఫైల్ ఆర్డీఓ కార్యాలయం వద్ద చేరడం జరిగిందని, ఇకనైనా ఆర్డీఓ ఫైల్ పరిశీలించి గత ప్రభుత్వంలో వ్యవహరించినట్లు కాకుండా ఈ ప్రభుత్వంలోనైనా నిరుపేదలకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మరో పోరాటానికి సిద్ధం అవుతామని ఆయన హెచ్చరించారు. అదే విధంగా ఈ విషయం పై స్థానిక ఎమ్మెల్యే స్పందించి నిరుపేదలకు పట్టాలు ఇప్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కడితి సతీష్, కుంచెఅంజిబాబు, సురేష్, చిన్న పాల్గొన్నారు.

దాట్ల సుబ్బరాజును కలసిన పి మల్లవరం గ్రామ మహిళలు, కార్యకర్తలు

విశాలాంధ్ర - తాళ్లరేవు : తాళ్లరేవు మండలం పి మల్లవరం గ్రామానికి చెందిన పలువురు మహిళలు, కార్యకర్తలు మురమల్ల క్యాంపు కార్యాలయంలో సోమవారం పి మల్లవరం పంచాయతీ నుంచి ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పనిచేసిన మహిళలు, కార్యకర్తలు కలిసారు, ఈ సందర్భంగా శాసనసభ్యులు సుబ్బరాజు మాట్లాడుతూ మీ పంచాయతీలో మీ అందరి కృషి అభినందనీయం అన్నారు, ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా గ్రామంలో ఏవిధమైన అభివృద్ధి లేదని, ఓయన్జిసి సంస్థలో కూడా స్థానికంగా చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి ధూళిపూడి వెంకటరమణ(బాబి), పితాని సత్యవతి, దున్నా క్రాంతి, శైలజ, సుజాత, శ్రవంతి, ప్రశాంతి, జ్యోతి, సరిత, అన్నపూర్ణ, కుమారి, పద్మ, నాగరత్నం, ప్రేమావతి, రామలక్ష్మి, కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - ఆలమూరు : రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి, కొత్తపేట నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి బండారు సత్యానందరావు సంచలన విజయాలు సాధించిన సందర్భంగా ఆలమూరు శివారు కొత్తూరు సెంటర్లో గల శ్రీ విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ మురళీకృష్ణ సంస్థల అధినేత వంటిపల్లి పాపారావు, ఆలమూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వంటిపల్లి సతీష్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా ఆలమూరులోని పాపారావు నివాసం నుంచి బాణసంచాలు కాలుస్తూ కొత్తూరు సెంటర్ రామాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాములవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. విఘ్నేశ్వర యూత్ సభ్యులు పాపారావు, సతీష్‌లను పూలమాలలతో పుష్పగుచ్ఛాలతో ముంచేత్తారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంతటి ఘనవిజయాన్ని అందించిన నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులకు, కార్యకర్తలకు, మురళీకృష్ణ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు, ఆలమూరు ఆడపడుచులకు, పేరుపేరునా పాపారావు కృతజ్ఞతలు తెలియజేశారు.

అంగరంగ వైభవంగా మహా గజమాల యాత్ర

విశాలాంధ్ర - మామిడికుదురు : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి వారి ఆలయంలో ప్రతీ ఏడాది జేష్ఠ శుద్ధ ఏకాదశి రోజున జరిగే స్వామి వారి దివ్య తిరు కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ నిర్మాత మొల్లేటి రామస్వామి, ఆదిలక్ష్మి దంపతుల నిలువెత్తు విగ్రహాలకి భారీ గజ మాల అలంకరించడం పరిపాటిగా వస్తుంది. ఈ ఏడాది రామస్వామి శత జయంతినీ పురస్కరించుకొని రాజోలు తాలూకా శెట్టి బలిజ సంక్షేమ సంఘం మరియు తాలూకా యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు. గ్రామాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసి గజ మాల యాత్రలో యువత భాగస్వామ్యం అయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేసారు. అదే విధంగా గ్రామ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, ముఖ్య నాయకులను కలిసి ఆహ్వాన పత్రికలు అందజేసి యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గజమాల యాత్రలో పాల్గొనే శెట్టి బలిజ సోదరులకు భోజన వసతి కల్పించారు. ప్రత్యేకంగా అలంకరించిన రథంపై భారీ గజమాలను ఏర్పాటు చేశారు. కేరళ వాయిద్యాలతో, డిజె బాణసంచా కాల్పులతో భారీ జన సందోహం నడుమ యాత్ర సాగింది. తాటిపాకలోని శెట్టి బలిజ సంక్షేమ భవనం వద్దకు చేరుకున్న జాతీయులు అందరూ ర్యాలీగా బయలుదేరి వెళ్ళారు. నగరం, మామిడికుదురు, పాశర్లపూడి గ్రామాల మీదుగా అప్పనపల్లికి చేరుకొంది. దారిపొడవునా సంఘీయులు ఘన స్వాగతం పలికారు. మహిళలు గజమాలకి హారతులు పట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అప్పనపల్లి ఆలయ ప్రాంగణంలో ఉన్న ఆలయ నిర్మాత మొల్లేటి రామస్వామి, ఆదిలక్ష్మి దంపతుల నిలువెత్తు విగ్రహాలకి భారీ గజమాల అలంకరించి పూజలు నిర్వహించారు.

బీజేపీలోకి వైసీపీ సర్పంచ్ దంపతులు

విశాలాంధ్ర - అనపర్తి : బడుగు,దళిత వర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులకు గత ప్రభుత్వ హయాంలో సరైన గౌరవం దక్కలేదని దాని పర్యవసానంగా నేడు కూటమిలోకి పలువురు నేతలు రావడం జరుగుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం రామవరంలో కుతుకులూరు సర్పంచ్ గొల్లు హేమతులసి సురేష్ దంపతులతో పాటు మరో 20 కుటుంబాలు బీజేపీలో చేరగా వారందరికీ పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే నల్లమిల్లి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ నలుగురు సామంతరాజుల పాలనతో విసిగిపోయి బలహీన, దళిత వర్గాల ప్రజాప్రతినిధులు బిజెపిలో చేరడం జరుగుతుందే తప్ప ఎవరినీ బలవంతంగా పార్టీలోకి తీసుకోవడం లేదని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శివాలయంలో అన్నసమారాధన

విశాలాంధ్ర - రాజానగరం : జేష్ఠ మాసం గాయత్రి జయంతి,ఏకాదశి పర్వదినాన్ని పరస్కరించుకుని మండల కేంద్రమైన రాజానగరంలోని శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ రాజలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం జరిగిన అన్న సమారాధనకు భక్తులు తాకిడి అధికంగా పెరిగింది. మండలకేంద్రమైన రాజానగరంలో మూడు శతాబ్దాల చరిత్రగల శివాలయంలో తొమ్మిదేళ్లుగా ఆలయ కమిటీ, భక్తులు సహకారంతో క్రమం తప్పకుండా అన్న వితరణ కార్యక్రమాన్ని ప్రతి సోమవారం ఘనంగా ఏర్పాటు చేస్తున్నారు.ఈ నేపథ్యంలో మండలంలోని సూర్యారావుపేట గ్రామానికి చెందిన కాళ్ళ శేషు,సత్య దంపతులు ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీన అన్న సమారాధన ఏర్పాటు చేశారు. దీంతో భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారు అన్నప్రసాదాలు స్వీకరించారు.తొలుత డమరుకనాథం చేయడంతో పాటు శంఖం పూరించి,అయ్యవారికి ప్రత్యేక హారతులు అందించి,పూజులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సోమవారం భారీగా అన్నవితరణ కార్యక్రమాన్ని గత తొమ్మిది వసంతలుగా నిర్వహిస్తున్నా మని,ఈ నేపథ్యంలో దాతల సహకారం కూడా కావాలని కోరారు.అన్నసమారాధన పాల్గనే దాతలు ముందుగా తమకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

కువైట్ మృతుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ పరామర్శ

విశాలాంధ్ర - పెరవలి : కువైట్‌లో జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో మృతిచెందిన పెరవలి మండలం ఖండవల్లి గ్రామానికి చెందిన మొల్లేటి సత్యనారాయణ (44), అన్నవరప్పాడు గ్రామానికి చెందిన మీసాల ఈశ్వరరావు (46) సౌదీ అరేబియాలో అనారోగ్యంతో మృతి చెందిన నల్లాకులవారిపాలెం గ్రామ స్తులు చోడబత్తుల విజయరాజు కుటుంబ సభ్యులను శాసన మండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ ఆదివారం పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పెరవలి మండలం నల్లకులవారిపాలెం గ్రామస్తులు చోడ బత్తుల విజయరాజు ఉపాధి నిమిత్తం సౌదీ అరేబియా వెళ్లి పని ఒత్తిడి వల్ల అనారోగ్యం పాలై అక్కడ మరణించారు. సౌదీఅరేబియ నుండి బాడీనితీసుకురావడంలో నలాకులవారి పాలెం గ్రామ సర్పంచ్ నల్లాకుల వెంకటేశ్వరరావు పెరవలి మండలం లైన్స్ క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్ సలాది ఉదయ భాస్కరరావు జిల్లా లైన్స్ గవర్నర్ కైండ్ నెస్ సొసైటీ అధ్యక్షులు గట్టిం మాణిక్యాలరావు బిజెపి నాయకులు గంగుల మురళీధర్ రెడ్డి ల కృషి తో తన భర్త మృత దేహాన్ని తీసుకురాగలిగామని ఆమె రవీంద్రనాథ్‌కు చెప్తూ కన్నీటి పర్యంతమయ్యారు. రవీంద్రనాథ్ స్పందిస్తూ వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మొల్లేటి శ్రీనివాసరావు కుమారుడు కు తమ రవళి స్పిన్నర్స్ లో ఉపాధి కల్పిస్తానని హామీ ఇచ్చారు. మీసాల ఈశ్వరరావు కుమారుడుకు ఉన్నత చదువులు నిమిత్తం సాయం అందిస్తానని, వారికి అవసరమైతే తన ఫ్యాక్టరీలలో ఉపాధి అవ కాశం కల్పి స్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖండవల్లి గ్రామ సర్పంచ్ నాగ రాజు ఉప సర్పంచ్ అతికాల శ్రీను రెడ్డి సత్యనారాయణ సానబోయిన హను మంతు అనుకుల శ్రీను పంతం చిన్న పంతం నాగులు నల్లకులవారిపాలెం సర్పంచ్ నల్లకుల వెంకటేశ్వరరావు కోపెళ్ళ చినబాబు, వెంకట శ్రీని వాస్ పెరవలి మండలం లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సీతయ్య నాయుడు పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థులకోసం ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి

విశాలాంధ్ర - ఆలమూరు : ఇటీవల నూతన రాష్ట్ర ప్రభుత్వంతో ప్రమాణస్వీకారం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు మొట్టమొదటి సంతకంతో ప్రవేశపెట్టిన మెగా డీఎస్సీలో ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని సామాజిక కార్యకర్త,ల్యాంప్ స్వచ్ఛంద సేవా సంస్థ, ఆంధ్ర ప్రదేశ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ బడుగు సుబ్బాయమ్మ కోరారు. సోమవారం ఆమె ఆలమూరు మండలంలోని విలేకరులతో మాట్లాడుతూ గత 24 సంవత్సరాల నుండి ఆమె చేస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా పాఠశాలల్లో బోధన విషయంలో రాష్ట్రంలో ఉన్న దివ్యాంగ విద్యార్థులు పడుతున్న అనేక ఇబ్బందులను చాలా దగ్గర నుండి చూసానని, పాఠశాలలో వారి నిమిత్తం ప్రత్యేక ఉపాధ్యాయులు ఎవరు లేరని, దివ్యాంగ పిల్లలు సమ్మిళిత విద్యకు తగు సౌకర్యాలు లేక విద్యకు దూరమై, మానసిక ఇబ్బందులకు గురవుతూ విద్యా ప్రగతిని భవిష్యత్తును కోల్పోతున్నారన్నారు. ఎన్ఈపి(న్యూ ఎడ్యుకేషన్ పాలసీ) 2020 ప్రకారం ప్రతి పాఠశాలలో ప్రత్యేక ఉపాధ్యాయులను నియమించవలసి ఉన్నది కాబట్టి మెగా డీఎస్సీలో ప్రత్యేక పోస్టులను కేటాయించాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. దీనితో దివ్యాంగ విద్యార్థులకు బంగారు భవిష్యత్తును ఏర్పాటు చేసిన వారు అవుతారని ఆమె సూచించారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ ప్రత్యేక ఉపాధ్యాయుల ఫెడరేషన్ (ఏపీయుఎస్టిఎఫ్) ద్వారా బడుగు మహిమ రావు, మల్లిడి సాయి లక్ష్మి, రవి ప్రసాద్ కలిసి నేడు మంగళగిరిలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిసి ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగ విద్యార్థుల సమస్యలను వివరించారు. అయితే వారి నిమిత్తం స్పెషల్ ఎడ్యుకేషన్ చేసి ప్రత్యేక పోస్టులు కొరకు ఎదురుచూస్తున్నట్లు వారు తెలియజేసి వినతి పత్రాన్ని అందజేశారు. ఆయన సానుకూలంగా స్పందించి తగిన ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచారని తెలిపారు.

కొమరగిరి లేఅవుట్ అవినీతిపై విచారణ చేపడతాం

సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : పేదవాడి స్థలాల పేరుతో కొమరగిరి ప్రాంతం నందు గత వైసిపి ప్రభుత్వంలో భూమి కొనుగోలు మరియు ల్యాండ్ ఫిల్లింగ్‌లో భారీ అవినీతి జరిగిందని, కొమరగిరి లేఅవుట్‌లో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టి, ప్రభుత్వ సొమ్మును కాజేసిన వారిపై చర్యలు తీసుకుంటామని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండ బాబు పేర్కొన్నారు. కాకినాడ అర్బన్ నియోజకవర్గానికి సంబంధించి కొమరగిరిలో పేదలకు ఇచ్చిన జగనన్న లే అవుట్‌ను సోమవారం హౌసింగ్ అధికారులతో కలిసి కొండ బాబు సమీక్షించి, లబ్ధిదారులతో మాట్లాడి కొమరగిరి లేఔట్‌లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకొని, మంచినీటి సరఫరా మరియు విద్యుత్ సమస్యలపై చేపట్టవలసిన చర్యలపై సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం కొండబాబు మీడియాతో మాట్లాడుతూ కొమరగిరి ఇళ్ల స్థలాల భూమి సేకరణ, ల్యాండ్ ఫిల్లింగ్‌లో ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి భారీ అవినీతికి పాల్పడ్డాడని, ప్రభుత్వ ఖజానాను దోచుకోవడానికి ద్వారంపూడి కాకినాడ నగరానికి 16 కిలోమీటర్లు దూరం నందు సముద్ర తీర ప్రాంతం కొమరగిరి గ్రామంలో సుమారు 350 ఎకరాల్లో ఇళ్ల స్థలాల కోసం లేఅవుట్ వేసి, 16,500 పట్టాలు ఇవ్వగా నాలుగు సంవత్సరాలు కావస్తున్నా ఇక్కడ కేవలం 250 మంది మాత్రమే ఇల్లు నిర్మాణం చేసుకున్నారని, లబ్ధిదారుల చేత బలవంతంగా బేస్మెంట్లు వేయించి పేద వర్గాలను నట్టేట ఉంచాడని, సముద్ర కోతకు గురయ్యి, చిన్నపాటి వర్షానికి గురయ్యే ప్రాంతాన్ని ఎంపిక చేసి దోచుకున్నారని, తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పేద వారి కోసం టిడ్కో గృహాలు నిర్మించి ఉన్నా అవి పేద వాళ్ళకు అందచేయకుండా వాటిని నిరుపయోగం చేశా డని, సాగరమాల ప్రాజెక్ట్ కోసం ఎకరం పొలం 20 లక్షలకు రైతుల నుండి ప్రభుత్వం కొనుగోలు చేస్తే, ఇక్కడ అదే భూమిలను ద్వారంపూడి 45 లక్షల పైబడి కొనుగోలు చేయించి వేల కోట్లు కాజేసా డని, ల్యాండ్ ఫిల్లింగ్ పేరుతో సుమారు 66 కోట్లు ప్రభుత్వ సొమ్మును కాజేసి, కనీస మౌలిక సదుపాయాలు కూడా ఏర్పాటు చెయ్యకుండా లబ్ధిదారులను గాలికి వదిలేసాడని, కొమ్మరిగిరి స్థలాల కొనుగోలులో జరిగిన అవినీతి పై పూర్తి సాక్షాధారాలతో నివేదికను ప్రభుత్వానికి అందజేసి, ప్రభుత్వ సొమ్ములను కాజేసిన ద్వారంపూడిపై చర్యలు చేపట్టి, పైసాతో సహా వసూలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్, డివిజనల్ ఇంజనీర్స్ అసిస్టెంట్ ఇంజనీర్స్, నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, ఒమ్మి బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

విశాలాంధ్ర - తాళ్లరేవు : తాళ్లరేవు శెట్టిబలిజ యాక్షన్ ఫోర్స్(ఎస్ఏఎఫ్) వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పుట్టినరోజు వేడుకలను తాళ్లరేవు మాధవరాయుని పేటలో స్థానిక ఎస్ఏఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరాయునిపేట రామాలయం వద్ద స్థానిక చిన్నారులచే కేక్ కటింగ్ చేయించి సుమారు 100 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ అందించారు. ఈ సందర్భంగా శెట్టిబలిజ యాక్షన్ ఫోర్స్ ప్రతినిధులు పితాని శ్రీనివాస్, రెడ్డి శివాజీ, గుబ్బల లోవరాజు మాట్లాడుతూ ఎస్ఏఎఫ్ ఏర్పాటు చేసి అనేకమంది ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం అందించిన సుభాష్ రామచంద్రపురం ఎమ్మెల్యేగా ఎన్నికవ్వడంతో పాటు, మంత్రి పదవి చేపట్టటం అభినందనీయమన్నారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఎటువంటి ఆర్భాటాలకు పోకుండా విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయమని ఆదేశించడం ఆయన సేవా నిరతికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో మాధవరాయుని పేట ఎస్ఏఎఫ్ యూత్ సభ్యులు, గాంధీనగర్ గణేష్ యూత్, తాళ్లరేవు చిల్డ్రన్స్ క్లబ్ ప్రతినిధులు, పలువురు మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్

విశాలాంధ్ర-పమిడిముక్కల: సమానత్వాన్ని, సమైక్యతను పరిరక్షించే బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక ని మత గురువు మౌలానా మీర్జా ఇబ్రహీం అలీ తెలిపారు. సోమవారం మండలం లోని అలినకీపాలెం, ఫత్తేలంక, వీరంకి, మేడూరు వీరంకిలాకు కపిలేశ్వరపురం గురజాడ తదితర గ్రామాల్లోని ముస్లింలు బక్రీద్‌ని పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అలినకీపాలెంలోని పెద్ద మసీదు “మజ్జిద్ హుస్సేన్ జామియా” గురువులు మాట్లాడుతూ హజ్రాతె ఇబ్రహీం మరియు హజ్రత్ ఇస్మాయిల్ ప్రవక్తల యొక్క త్యాగాలకు ప్రతీకగా పండుగ జరుపుకుంటారని తెలిపారు. అల్లాహ్ పై నమ్మకాన్ని, విశ్వాసాన్ని కలిగి ఎదుటివారికి సహాయం అందించాలని సేవాభావమే ముఖ్యమని తెలిపారు. నమాజ్ అనంతరం ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

విశాలాంధ్ర-బంటుమిల్లి :- త్యాగానికి ప్రతీక పవిత్ర బక్రీద్ పర్వదినాన్ని ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులందరికీ పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం ముస్లిం సోదరులతో కలసి ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ త్యాగానికి ప్రతీకగా ప్రపంచవ్యాప్తంగా ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున జరుపుకునే పండుగ, మక్కా మదీనా యాత్రలు చేస్తూ అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ బక్రీద్ అన్నారు. అల్లాహ్ ఆశీర్వాదం మన రాష్ట్రంపై మెండుగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ముస్లింల సంక్షేమానికి గతంలో టిడిపి ప్రభుత్వం అమలు చేసిన ఎన్నో పథకాలు ఆగిపోయాయన్నారు. అన్ని విధాల నష్టపోయిన మన రాష్ట్రానికి రాబోయే కాలంలో అల్లా ఆశీర్వాదంతో ముస్లింల సంక్షేమానికి ప్రణాళికాబద్ధంగా మరిన్ని సంక్షేమ పథకాలు అమలుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, పలువురు ముస్లిం సోదరులు, స్థానిక నాయకులు ప్రార్థనల్లో పాల్గొన్నారు.

మొవ్వ మండలంలో బక్రీద్ వేడుకలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండలంలో సోమవారం బక్రీదు వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ముస్లింలు నిర్వహించారు. త్యాగం, భక్తి, విశ్వాసానికి ప్రత్యేక బక్రీద్ సందర్భంగా మహమ్మద్ ప్రవక్త బోధించిన సమైక్య తను సోదర భావాన్ని తలుచుకుంటూ ముస్లింలు ఈద్ ముబారక్ వేడుకలను నిర్వహించుకున్నారు. మండలంలోమొవ్వ, నిడుమోలు, భట్లపెనుమర్రు, కోసూరుతురకపాలెంగల ఒక్కొక్క మసీదులో, కాజలోని రెండు మసీదులలో ఈ వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మసీదులలో ఇమాముల ఆధ్వర్యంలో నమాజులు చేసుకుని కురాన్ పటించి బక్రీద్ విశిష్టాన్ని వివరించారు. అలాగే ఈద్ ముబారక్ శుభాకాంక్షలు. పేద వర్గాలకు దానధర్మాది కార్యక్రమాలు నిర్వహించారు.

విశాలాంధ్ర-ఘంటశాల: త్యాగాలకు ప్రతీక భక్రీద్ అని ముస్లిం మత గురువు మహ్మద్ ఇస్మాయిల్ అన్నారు. ఘంటశాల చిన్న మసీదులో అంతర్జాతీయ అహ్మదియ ముస్లిం జమాత్ ఆధ్వర్యంలో సోమవారం ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో భక్రీద్ పండుగను పురస్కరించుకొని అల్లాకు ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మతగురువు మహ్మద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ భక్రీద్ ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ వివరించాలనీ, నీకున్న దానిలో నీకంటే పేదవారికి దానమివ్వాలనీ ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలగాలనీ ఈ విషయాలు వివరించటానికి అల్లా దేవుడు హజ్రత్ మహ్మద్ ను అవతరింపజేసాడన్నారు. కృష్ణాజిల్లా అధ్యక్షులు షేక్ ఖాసీమ్ సాబ్, షేక్ జాకీర్ హుస్సేన్, షేక్ ఆసీస్, షేక్ ఖాలీషా, షేక్ జాఫర్ పాల్గొన్నారు.

వైభవంగా వేణుగోపాలస్వామి కళ్యాణోత్సవాలు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో వేంచేసియున్న వాడపల్లి క్షేత్ర పాలకుడైన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణు గోపాల స్వామి వారి దివ్య తిరు కళ్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి సోమవారం సాయంత్రం 6.30 గంటలకు స్వామి వారి కళ్యాణం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఉప కమిషనర్, దేవస్థానం కార్యనిర్వహణాధికారి భూపతిరాజు కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉదయం స్వామి వారికి అర్చకులు పంచామృతాభిషేకం తదితర పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అన్నదాన భవన నిర్మాణానికి విరాళాలు : వాడపల్లి దేవస్థానం పరిధిలో నిర్మిస్తున్న వకుళమాత అన్న ప్రసాద భవన నిర్మాణానికి సోమవారం పలువురు దాతలు విరాళాలు సమర్పించారు. ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామానికి చెందిన కొడాటి రవికిషోర్, వెంకట రత్నకుమారి దంపతులు రూ.1,00,008, హైదరాబాద్ కూకట్ పల్లికి చెందిన పోటూరి రామకృష్ణంరాజు రూ.50,000 విరాళంగా అంద జేశారు. దాతలకు స్వామి వారి ప్రత్యేక దర్శనం, వేదాశీర్వచనం అనంతరం కార్యనిర్వహణా ధికారి కిషోర్ కుమార్, అర్చకులు, సిబ్బంది స్వామి వారి చిత్ర పటాలను అందజేశారు.

విశాలాంధ్ర - కరప : కరప మండలం, కొంగోడు గ్రామంలో శ్రీదేవి భూదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ పూజారులు ధర్మకర్తలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారని గ్రామ మాజీ సర్పంచ్ మేడిశెట్టి సుబ్బరాజు తెలిపారు. కొంగోడు గ్రామంలో వేంచేసి ఉన్న వెంకటేశ్వర స్వామి స్వయంభు 120 సంవత్సరాలు పురాతనమైన దేవాలయం అని సుబ్బరాజు తెలిపారు. ప్రతి సంవత్సరం దీప ధూప నైవేద్యాలతో స్వామి వారిని ఆరాధిస్తూ భక్తులు తమ కోర్కెలు తీరేందుకు మొక్కులు చెల్లిస్తారని ఆయన పేర్కొన్నారు. వేద పండితులు ఆచార్యవచనాలతో కల్యాణ మహోత్సవంలో పాల్గొనే భక్తులకు ఆలయ పూజారులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆ వెంకటేశ్వర స్వామి కరుణాకటాక్షాలు ప్రజలపై వెల్లు విరవాలని వేద పండితులు కోరారు. ఈ కార్యక్రమంలో పనింద్ర, నాగపద్మ, వెంకటరమణ కుమారి, భక్తులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు మండలంలోని గుమ్మిలేరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వార్షిక కల్యాణోత్సవం సోమవారం వైభవంగా నిర్వహించారు. స్వామివారి 36వ వార్షిక కల్యాణోత్సవం సందర్భంగా ముందుగా స్వామివారికి గ్రామోత్సవం జరిపించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం ఆలయ ప్రధాన అర్చకులు విజయకుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో పలువురు వేద పండితులు శాస్త్రోక్తంగా స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించారు. గ్రామానికి చెందిన గుణ్ణం త్రిసోను శ్రీ సంయుక్త దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి కల్యాణోత్సవాలలో పాల్గొన్నారు. కల్యాణోత్సవం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం వెంకటేశ్వర స్వామి భక్తి మండలి స్వామివారి భక్తి గీతాలు ఆలాపన చేశారు.

పేదరికం చదువుకు ఆటంకం కాకూడదు

బాల కార్మిక వ్యవస్థపై అవగాహన

విశాలాంధ్ర - ఆత్రేయపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామా నికి చెందిన అనూస్ స్వచ్ఛంద సంస్థ విద్యా బ్యాంక్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న “నేను బడికి పోతా 2024” కార్యక్రమం లో భాగంగా బాల కార్మిక వ్యవస్థపై అవగాహన ర్యాలీ గ్రామంలో నిర్వహించారు. అనం తరం పేదరికం చదువుకి ఆటంకం కాకూడదనే ఉద్దేశంతో నిర్వాహకుడు ఉపాధ్యా యుడు చింతా శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో బెంగళూరుకు చెందిన అన్నపూర్ణ శేఖర్ మరియు వైజాగ్‌కు చెందిన మచ్చ నిరంజన్ కుమార్‌లు సమకూర్చినటువంటి విద్యా సామాగ్రి పేద చిన్నారులకు పంపిణీ చేసి వలస కూలీ చిన్నారులచే సామూహిక అక్షరా భ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనూస్ సంస్థ అధ్యక్షురాలు అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో టాపర్లకు అభినందనలు

విశాలాంధ్ర - తాళ్లరేవు : ఇటీవల పదవ తరగతి ఫలితాల్లో తాళ్ళరేవు మండలం ఇంజరం ప్రభుత్వ పాఠశాలలో చదివిన కుమారి బల్ల ఉషా ఐశ్వర్య 583 మార్కులతో తాళ్ళరేవు మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది, సామాజిక కార్యకర్త ధూళిపూడి వెంకటరమణ(బాబి) ఆధ్వర్యంలో ఐశ్వర్యను అభినందించి, బ్యాగ్‌ను అందజేశారు. ఐశ్వర్య ఇంటర్మీడియట్ చదువు నిమిత్తం ముమ్మిడివరం నియోజకవర్గం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు “ప్రోత్సాహం” ద్వారా చదివిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తుల వెంకటరమణ, దున్నా సుబ్రహ్మణ్యం, పితాని విష్ణు, దున్నా చంటి, శ్రీరాములు, ఉంద్రు చినబాబు, చిట్టూరి వెంకటేశ్వరరావు, ఎన్నం శ్రీను, బల్ల చిరంజీవి, చింతపల్లి శ్రీను, క్రాంతి, వెంటపల్లి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబి మాట్లాడుతూ ఐశ్వర్య ఉన్నత చదువులు పూర్తి అయ్యే వరకూ సహకారం అందజేస్తామని తండ్రి కోటయ్యకు తెలియజేశారు.

‘అమేజాన్ ఫ్రెష్’ సేవలు విస్తరణ

విశాలాంధ్ర - రాజమండ్రి/అమలాపురం : పండ్లు, కూరగాయలు, చిల్డ్ ఉత్పత్తులు, సౌందర్యం, బేబీ, పర్సనల్ కేర్, పెట్ ఉత్పత్తులు, ఇతర నిత్యావసరాలు వంటి తడి, పొడి కిరాణా సరుకుల ఫుల్-బాస్కెట్ కిరాణా సరుకుల సర్వీసును అమేజాన్ ఫ్రెష్ 130కి పైగా నగరాలకు విస్తరించినట్లు అమేజాన్ ఇండియా ప్రకటించింది. అమేజాన్ ఫ్రెషస్ ఇన్ డైరెక్టర్ శ్రీకాంత్ శ్రీరామ్ మాట్లాడుతూ అమేజాన్ ఫ్రెష్ సెల్లర్స్ పండ్లు కూరగాయలను 11,000కి పైగా రైతుల నుండి సేకరిస్తారన్నారు. ‘4-స్టెప్ నాణ్యతా తనిఖీ’ ద్వారా ఉత్పత్తి యొక్క నాణ్యతను నిర్ధారిస్తారన్నారు. అంబాలా, ఔరంగాబాద్, హొషియార్ పూర్, ధార్వాడ్, ఉనా, సూరి వంటి 130కి పైగా నగరాల్లో ఈ సేవలు అందిస్తున్నట్టు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ఇతరులు తమ వారపు/నెలవారీ బాస్కెట్‌ను రూపొందిస్తున్నప్పుడు అమేజాన్ ఫ్రెష్ సెల్లర్స్ బ్యాంక్ భాగస్వాముల నుండి ఉత్తేజభరితమైన డీల్స్ పొందుతారన్నారు.

అమేజాన్ ఫ్రెష్ భారతదేశంలో కిరాణా షాపింగ్‌ను పునః రూపుదిద్దుతోందన్నారు. భారతదేశంలో 130 పట్టణాల్లో మాకస్టమర్స్ ఇంటి ముంగిటకు మేము తాజా ఉత్పత్తి, నిత్యావసరాలు తెస్తామని అన్నారు. కస్టమర్స్‌కు సేవలు అందించడానికి విస్తరణ దృష్టి కేంద్రీకరణలు తమ నిబద్ధతను ప్రదర్శిస్తాయనీ, తాజా ఉత్పత్తి నాణ్యతా ఉత్పత్తులపై. నిత్యావసరాల కోసం ఉత్తమమైన ఆన్‌లైన్ షాపింగ్ అనుభవాన్ని వారికి అందిస్తామని తెలిపారు. ఇంకా కస్టమర్స్ క్యాష్ బాక్, ఆఫర్స్, బ్యాంక్ డిస్కౌంట్స్ నుండి ప్రయోజనాలు పొందవచ్చునని చెప్పారు.

మాయమాటలు చెప్పి మోసం

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు మండలంలోని మూలస్థాన అగ్రహారం గ్రామానికి చెందిన ఎర్రంశెట్టి దుర్గారావు అలియాస్ దుర్గయ్య మాయమాటలతో పలువురిని మోసం చేసి నగదు, బంగారం కాజేసినట్లు సోమవారం పలువురు బాధితులు ఆరోపించారు. మూలస్థానానికి చెందిన ఒక కుటుంబంలో పెళ్ళికాని యువకుడికి సంబంధం తీసుకువచ్చానని చెప్పి వారికి తాను ఏర్పాటు చేసిన కొందరు వ్యక్తులను పరిచయం చేసి వారే వధువుకు సంబంధించిన వారని చెప్పి త్వరలో పెళ్లి చేస్తానని నమ్మించి పెళ్ళికొడుకు కుటుంబం వద్ద నుంచి పలు దఫాలుగా పెళ్లికూతురు కుటుంబం తీసుకురమ్మన్నట్లుగా వారితో ఫోనులు చేయించి డబ్బులు బంగారం కొట్టేశాడు. ఇదిలా ఉండగా బ్యాంకులో తాకట్టు పెట్టిన పాత బంగారం వేలానికి వచ్చిందని దాన్ని తక్కువ ధరకు ఇప్పిస్తానని చెప్పి సింగంశెట్టి సురేష్ అనే వ్యక్తి దగ్గర నుంచి నాలుగు లక్షల పదివేల రూపాయలు కొట్టేశాడు. అయితే బాధితుడు బంగారం గురించి ఎన్నిసార్లు అడిగినా రేపు మాపు అని చెప్పడంతో నిందితుడు గురించి ఎంక్వైరీ చేయగా అతడు ఈ విధంగా పలువురు దగ్గర నుంచి డబ్బులు వసూలు చేసినట్టు తెలుసుకొని ఆలమూరు పోలీస్ స్టేషన్‌లో నిందితుడి పై ఫిర్యాదు చేయడంతో పాటు సోమవారం మీడియాకు తెలియజేశాడు. దుర్గారావు బాధితులు ఇంకా చాలామంది ఉన్నారని, రావులపాలెంలో ఒక బైక్ షోరూం అతని దగ్గర నుంచి సైతం ఇలా తక్కువ ధరకే బంగారం ఇప్పిస్తానని చెప్పి పది లక్షల వరకు కొట్టేసినట్లు గ్రామస్తులు చెబుతున్నారు.

ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే కాగిత

విశాలాంధ్ర-పెడన : బక్రీద్ పండుగ సందర్భంగా పెడన పట్టణంలో ఈద్గా వద్ద ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని త్యాగ నిరతికి ప్రతీక బక్రీద్ అని దైవ ప్రవక్త ఇబ్రహీం త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లిం సోదర సోదరీమణులందరికీ ఎమ్మెల్యే బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. సాయంత్రం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ కార్యనిర్వహణ కార్యదర్శి ఎండి హమీదుల్లా (గుజ్రాల్) ఏర్పాటు చేసిన విందులో ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెడన పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల. శ్యామలయ్య, ప్రధాన కార్యదర్శి వాహబ్ ఖాన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పూల బాబు, హన్ను, ఖదీర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సులేమాన్ దాదా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.